1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

మంగళవారం | అక్టోబర్ 15, 2024 | www.navatelangana.com

15 నుండి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

నవతెలంగాణ-నకిరేకల్

ఈ నెల 15 నుండి నవంబర్ 14వ తేదీ వరకు పశువులకు ఉచితంగా సామూహిక గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారులు జె .రామ్ రెడ్డి, బి. రవికుమార్ తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 15న వల్లభాపురం, తాటికల్, 16న నడిగూడెం, తాటికల్, 17 ,18 తేదీలలో బైరెడ్డిగూడెం, ఆర్లగడ్డ గూడెం, ఓగోడు, 19న టేకుల గూడెం, తేట్టే కుంట, 21, 22 తేదీల్లో పాలెం, నరసింహపురం, మంగళపల్లి, 23న అర్ధ వారి గూడెం, 24, 26 తేదీల్లో మంగళపల్లి, 25 26 తేదీలలో గోరింకలపల్లి, కడపర్తి, 28న నెల్లిబండ, మోదిని గూడెం, 29, 30 తేదీలలో చందంపల్లి, మరూరు, గొల్లగూడెం, నవంబర్ 1న పెరకబాయి గూడెం, చందుపట్ల, 2 న మోరగూడెం, చందుపట్ల, 4 న కందిమల్ల వారి గూడెం, పాదూరి వారి గూడెం, నోముల, 5,6 తేదీలలో మండలాపురం, 7న నోముల, 8, 14 తేదీల్లో నకిరేకల్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాగర్ సందర్శించిన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను సోమవారం నాడు హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీకి విద్యార్థులు సందర్శించారు. సాగర్ లోని బుద్ధ వనం లో ఏర్పాటు చేసిన ధమ్మ విజయం కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఈ బృందం నాగార్జునసాగర్ డ్యాం ను సందర్శించి అనంతరం సాగర్ జలాశయంలో విహరించారు. వీరితోపాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇంగ్లీష్ ,ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ విద్యార్థులు కూడా ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్.. అయ్యేదెట్ట..?



లే అవుట్ రెగ్యుల రైజేషన్‌స్కీం (ఎల్ఆర్ఎస్) గందరగోళంగా తయారైంది. 2020లో అనధికార లేఅవుట్లను రెగ్యులరైజ్ చేసేందుకు గత ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది.అప్పట్లో న్యాయ వివాదాల కారణంగా ఆ ప్రక్రియ మూలన పడిపోయింది. ప్రస్తుతం ఆ వివాదాలు తొలగిపోవడంతో ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసేందుకు శ్రీకారం చుట్టింది. కానీ.. ఇప్పుడు దరఖాస్తులు తారుమారు కావడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. ఒకే ఊరి పేరు రెండు చోట్ల ఉండడం, ఒక ఊరి దరఖాస్తులు మరో ఊరిలో కనిపిస్తుండడంతో అధికారులు ఆన్‌లైన్ చేసేందుకు తలనొప్పిగా మారింది. క్షేత్రస్థాయిలో ప్లాట్లను పరిశీలించేందుకు అధికారుల బృందాలు వెళ్లినసమయంలో కొందరి దరఖాస్తులు, మరికొందరి ప్లాట్ల వివరాలు కనిపించడం లేదు.

- ఒక ఊరి దరఖాస్తులు మరో ఊరిలో..
- ఆన్‌లైన్ చేసే క్రమంలో ఇబ్బందులు
- క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు
- ఆందోళనలో దరఖాస్తుదారులు
- క్రమబద్ధీకరణలో రాష్ట్రంలో రెండవ స్థానంలో నల్లగొండ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

లే అవుట్ రెగ్యులరైజేషన్‌స్కీం (ఎల్ఎర్ఎస్)కు 2020 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు వారి అవసరాల మేరకు ఆ ప్లాట్లను క్రయ విక్రయాలు జరగడంతో దరఖాస్తు చేసుకున్న సమయంలో ఫోన్ నెంబర్లు వేరుగా ఉన్నాయి. ప్రస్తుతం కొనుగోలు చేసిన వారి వివరాలు వేరుగా ఉన్నాయి. ఒక ఊరిలో చేసుకుంటే మరో ఊరిలో చూపిస్తోంది. వరంగల్ జిల్లా అమ్మనబోలు గ్రామానికి చెందిన దరఖాస్తులు నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఉన్నట్లు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదయ్యాయి. గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తుచేసుకున్నారు. అయితే వారి పేర్లు భూదాన్ పోచంపల్లిలో కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన క్షేత్రస్థాయి సిబ్బంది పైఅధికారుల దృష్టికితీసుకెళ్లారు. ఆ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనే దానిపై స్పష్టత లేదు. ఒకవేళ ఆన్‌లైన్‌లో వాటిని మార్చేందుకు అవకాశం లేకపోతే అవి తిరస్కరణకు గురయ్యే అవకాశముంది.

1,35,914 దరఖాస్తులు

రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం 2020లో పట్టణాలు, గ్రామాల్లో అనధికారిక ప్లాట్లు, లేఅవుట్లను రెగ్యులరైజ్ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించింది. దరఖాస్తు ఫీజుగా రూ. వెయ్యిగా నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీ.పరిధిలో72795 గ్రామ పంచాయతీల, పరిధిలో 56564, యూడీఏ పరిధిలో 6555 మంది, మొత్తం 1,35,914 మంది 1000 ఫీజును చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం లేఅవుట్ల క్రమబద్ధీకరణకు పూనుకుంది. అందులో భాగంగా జిల్లాలో వచ్చిన దరఖాస్తులన్నింటిని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు రెవెన్యూ ఆర్ఐ, ఇరిగేషన్ ఏఈలు క్షేత్రస్థాయిలోపరిశీలిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో చేసే క్రమంలో ఇబ్బందులు

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు

ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్న విధంగా ప్లాట్ లోకేషన్లో ఉందా లేదా, అనే విషయాన్ని తేల్చడానికి 20 రోజులుగా క్షేత్రస్థాయి పరిశీలన కొనసాగుతుంది. నాలుగేళ్ల క్రితం చేసిన దరఖాస్తులకు సంబంధించి ప్లాట్లు ఆన్‌లైన్‌లో కనిపించక గందరగోళ పరిస్థితి నెల కొంది. అవి ఎక్కడున్నాయో గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.దీంతో ఇప్పటివరకు 50 శాతంవరకు పరిశీలన కార్యక్రమం పూర్తయ్యింది.ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఇలా ఎల్ ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసిన ప్లాట్లకు రోడ్డు ఉందా లేదా ఎవరు పేరు మీద ఉందనేది పంచాయతీ కార్యదర్శి పరిశీస్తున్నారు.రెవెన్యూ ఆర్ఐ, ఆ ఫ్లాట్ పై ఏవైనా కోర్టు కేసులు ఉన్నాయా లేదా అనేది పరిశీలిస్తారు. ఇరిగేషన్ శాఖ ఏఈ ప్లాటు ఏవైనా ఎఫ్‌టీఎల్, బఫరోజోన్ పరిధిలో ఉందా అనేది నిర్ధారించి అన్ని కరెక్టుగా ఉంటే ఆన్‌లైన్ యాప్‌లో అప్లోడ్ చేస్తారు. మూడు స్థాయిల్లో ఎల్ 1 క్షేతస్థాయిలో, ఎల్ 2 డివిజన్ స్థాయిలో, ఎల్ 3 జిల్లాస్థాయిలో పరిశీలించి దానికి సంబంధించిన చార్జీలు చెల్లించిన అనంతరం సదరు దరఖాస్తుదారునికి ఎల్ఆర్ఎస్ సర్టిఫికెట్లుఇవ్వనున్నారు. నిబంధనల ప్రకారం లేని వాటిని తిరస్కరించనున్నారు

క్రమబద్ధీకరణలో రాష్ట్రంలో రెండవ స్థానంలో నల్లగొండ..

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణలో నల్లగొండ జిల్లా రాష్ట్రంలోనే ప్రస్తుతం రెండవ స్థానంలో ఉంది. జిల్లాలోని మున్సిపాలిటీపరిధిలో 72795, గ్రామ పంచాయతీల పరిధిలో 56564, యూడీఏ పరిధిలో 6555 మంది, మొత్తం 1,35,914 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో ఈ నెల 12వ తేదీ వరకు అధికారులు గ్రామపంచాయతీ స్థాయిలో12927, మున్సిపాలిటీ స్థాయిలో11746, మొత్తం1,35,914 దరఖాస్తుల్లో 24,681 దరఖాస్తులను పరిశీలించి క్రమబద్ధీకరణ చేయడంలో రాష్ట్రంలోనే నల్లగొండ 2వ స్థానంలో ఉంది.

దరఖాస్తు చేసుకునే వారికి మరో అవకాశం వస్తుంది

డీటీపీసీ అధికారి లక్ష్మీనారాయణ. నల్లగొండ

ఎల్ఆర్ఎస్ ద్వారా ఇంటి స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకునే వారికోసం మరో అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది. ఇంటి స్థలాలు కొనుగోలు చేసిన వారు ప్రభుత్వం నిర్దేశించిన తేదీలోపు ఉంటే క్రమబద్ధీకరణ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ 3 నెలల గడువులోపు పూర్తి చేయాల్సి ఉంది.

సమాజ రుగ్మతలకు బుద్ధుని బోధనలే శరణ్యం

- బుధవనంలో ధమ్మ విజయం వేడుకల్లో
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



సమాజం రుగ్మతలకు బుద్ధుని బోధనలు ఒకటే శరణ్యమని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుద్ధవనం లో సామ్రాట్ అశోక చక్రవర్తి బౌద్ధ ధమ్మను స్వీకరించిన రోజు, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బౌద్ధ ధమ్మ దీక్ష తీసుకున్న రోజు అక్టోబర్ 14 కావడంతో సోమవారం భౌద్ధవనంలో ధమ్మ విజయం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థం మితిమీరి అత్యాశ తారా స్థాయికి చేరి అతలాకుతలమైన ప్రస్తుత సమాజంలో బుద్ధుని పంచశీల పాటిస్తే యుద్ధాలకు తావే లేదన్నారు. హైదరాబాదు నుండి నాగార్జునసాగర్ కు ప్రత్యేక టూరిజం క్యారిడార్ ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలోనే నాగార్జునసాగర్ ను ఉత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరముందన్నారు. అనంతరం శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి మాట్లాడుతూ ఇక్ష్వాకుల కాలంలో నాగార్జున కొండలో విలసిల్లిన బౌద్ధాన్ని ప్రస్తావిస్తూ బుద్ధ వనం రాబోయే రోజుల్లో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా మారనుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని హంగులతో సిద్ధమైన బుద్ధవనం రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఆసియాలోనే అరుదైన బౌద్ధ వారసత్వ థీమ్ పార్కుగా గుర్తింపు పొందనున్నట్లుగా తెలిపారు. మోక్షానందా బుద్ధ విహార అధ్యక్షులు ధర్మ రక్షిత బౌద్ధ దమ్మ విజయాల గురించి వివరించగా, లతా రాజా ఫౌండేషన్ సలహాదారులు పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దమ్మ దీక్ష తీసుకున్న నేపథ్యం గురించి వివరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బుద్ధ వనం ప్రత్యేక పర్యాటక స్థావరమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, బుద్ధ వనం ప్రత్యేక అధికారి ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ధమ్మ విజయం, ధమ్మ దీక్షోత్సవాలు పర్యాటక ప్రాధాన్యత కలిగి ఈ తరానికి బౌద్ధం పట్ల అవగాహన కల్పించడానికి తోడ్పడతాయన్నారు. ఈ వేడుకల్లో ఒగ్గు నృత్య కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి . ఈ కార్యక్రమంలో బుద్ధవనం అధికారులు సుధన్ రెడ్డి, ఈమని శివనాగిరెడ్డి, సూర్య ప్రకాష్ రావు, శ్యామ్ సుందర్ రావు ,మహేంద్ర హిల్స్ లోని మహాబోధి బుద్ధ విహార, మైసూర్ బైలా కుప్పే లోని మహా బోధి విహార నుండి బద్ధ భిక్షువులు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఇంగ్లీష్ ,ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కంది) 60 మంది దక్షిణ దేశాల విద్యార్థులు, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ పై కంట్రోల్ రూమ్ బాగా పనిచేయాలి

- సమస్యపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు
- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఈ వానాకాలం ధాన్యం సేకరణ పై ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ బాగా పని చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం వానకాలం ధాన్యం సేకరణ కు సంబంధించి సమాచారం, ఫిర్యాదుల స్వీకరణకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9963407064 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటలకు పని చేసే విధంగా రెండు విడతలలో విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించడం జరిగిందని, ఈ కంట్రోల్ రూంలో వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పని చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తక్షణమే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలి

16న మండలాలకు వెళ్లి పర్యవేక్షించాలి

కలెక్టర్ నారాయణరెడ్డి

ఇందిరమ్మ కమిటీలను మంగళవారంలోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చైర్మెన్‌గా, స్వయం సహాయక మహిళ సంఘాల నుండి ఇద్దరు, ఎస్సి, ఎస్టీ, బీసీ, ఇతరుల నుండి ముగ్గురు, కన్వీనర్ గా గ్రామ పంచాయతీ కార్యదర్శి తో గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ పట్టణ స్థాయిలో వార్డ్ కౌన్సిలర్ లేదా ప్రత్యేక అధికారిచైర్మెన్‌గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు, ఎస్సి, ఎస్టీ, బీసీ, ఇతరుల నుండి 3, వార్డు అధికారి కన్వీనర్ గా ఉండేలా వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ మొత్తం ప్రక్రియ మంగళవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకు మార్టి గేజ్ నుండి రిలీజ్ ఆయన పట్టాలను మండలాలు, గ్రామాల వారిగా జాబితా రూపొందించి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ విషయంపై మండల ప్రత్యేక అధికారులు ఈ నెల 16న మండలాలకు వెళ్లి పర్యవేక్షించాలని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట లబ్దిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందించాలన్నారు. సోమవారం మొత్తం 34 మంది ఫిర్యాదులు దారులు వారి ఫిర్యాదులను సమర్పించగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 24,ఇతర శాఖలకు సంబంధించి 10 ఫిర్యాదులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ప్రమాద బాధితునికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన శాలిగౌరారం వెలుగుసీసీ గుణగంటి బాలు గౌడ్ ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ అయ్యింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సోమవారం ప్రమాద బాధితున్ని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు

నవతెలంగాణ-మర్రిగూడ

పశువైద్య ,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 15 నుండి నవంబర్ 14 వరకు పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయడం జరుగుతుందని మండల పశు వైద్య అధికారి డాక్టర్ పి.సురేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.రెండు పశు వైద్య బృందాలుగా అన్ని గ్రామాలను సందర్శించి టీకాలు వేయడం జరుగుతుందని,ఒకరోజు ముందుగానే ఆయా గ్రామాలలో సమాచారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మండలంలో పశువులు కలిగి ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

త్రిపురారం : మండల పరిధిలోని గొర్రెలు పశువులు పెంపకం దారులకు మండల పశు వైద్య అధికారి నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల పదిహేనవ తారికునుంచి వచ్చేనెల పద్నలుగో తారీఖు వరకు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలి వ్యాధి నివారణకు టికాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఇట్టి కార్యక్రమాన్ని మండలపరిధిలోని రైతులు, గొర్రెల, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలనికోరారు.

టీటీడీలో రాష్ట్రస్థాయి చేనేత ప్రదర్శన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈనెల 20 నుండి నవంబర్ 2 వరకు నల్గొండ పట్టణంలోని శివాజీనగర్‌లో ఉన్న టిటిడి కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి చేనేత ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శనలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 50 నుండి 60 చేనేత సహకార సంఘాలు వివిధ రకాల ఉత్పత్తులతో ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



గుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామంలో ఉన్నటువంటి శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి సోమవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ రూ.10000, పులిమామిడి నర్సిరెడ్డి, ఏడు దొడ్ల కృష్ణారెడ్డి రూ.55000 విరాళంగా గౌడ సంఘానికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గౌడ కులస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

సన్నాలకు ప్రభుత్వం ప్రోత్సాహం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వం సన్నధాన్యం సాగును ప్రోత్సహిస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డ, మండలంలోని తాటికల్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నధాన్యానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. మధ్య దళారులను ఆశ్రయించవద్దని పేర్కొన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.. కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరిగినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ చంద్ర శేఖర్, మండల వ్యవసాయ అధికారి జానిమియా, పీఏసీఎస్ సీఈవో జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది నాగరాజు, సైదులు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల : రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల లో సోమవారం చిట్యాల, వెలిమినేడు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్రెడ్డి, ఎంపీడీఓ జయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్లు సుంకరి మల్లేష్ గౌడ్, ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మెన్ బోంతల అంజిరెడ్డి, పీఏసీఎస్ సీఈఓలు బ్రహ్మాచారి, బొంతల రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ మాజీ చైర్మెన్లు పిశాటి భీష్మారెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్‌లో 25 ఫిర్యాదులు

- ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అర్జీదారులు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో 25 ఫిర్యాదులు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా, చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

విరిగిపడిన విద్యుత్ స్తంభం

- హైవే రోడ్డులో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని బయాందోళన
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పెద్దవూర



విద్యుత్ అధికారులు నిర్లక్ష్యానికి నిలువుటద్దం విరిగిన కరెంటు స్తంభం. ఇది ఎక్కడో ఏమారుమూల ప్రాంతంలో ఉందనుకుంటే అది పొరపాటే..ఈ కరెంటు స్తంభం హైదరాబాద్, నాగార్జున సాగర్ ప్రధాన రహదారిపై ఉంది. విద్యుత్ స్తంభం విరిగి పోయి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నా ఆ శాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు, వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నాగార్జునసాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిలోని నీమానాయక్ తండా సమీపంలో గుర్తు తెలియని వాహనం 10 రోజుల క్రితం విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. దాంతో స్తంభం అడుగు భాగం విరిగి తీగలమీద ఆధారం తో వంగిపోయి ఉంది. ఏమాత్రం గాలి దుమారం వీచినా అస్తంభంతో పాటు మరో నాలుగైదు స్తంబాలు విరిగి పోయే ప్రమాదముంది. ఈ సమస్యను సంబంధిత శాఖాధికారులు పట్టించు కోకపోవడంతో జాతీయ రహదారిపై వైపు వెళ్తున్న ప్రయాణికులు, వాహనదారులు జంకుతున్నారు. ఈ మార్గంలో నాగార్జున సాగర్ వెళ్లే పర్యాటకులు నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విరిగిన స్తంభం పై 11కేవీ లైన్ ఉండడంతో వెంటనే సరిచేయకపోతే ప్రాణనష్టం జరిగే అవకాశముందని, విద్యుత్ అధికారులు స్పందించి ఎలాంటి ఘటన జరుగకుండా చూడాలని అక్కడి స్థానిక తండా వాసులు,వాహనదారులు కోరుతున్నారు.

రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడవద్దు

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ



రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడవద్దని టెక్నికల్ సమస్య వల్ల ఆలస్యం జరుగుతుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కొండభీమనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు సుమారు లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు అవాక్కులు చేవాక్కులు పేలుతూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ ప్రజా సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీదర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, ఆర్డీవో శ్రీరాములు, ఎంపీడీవో ధానియల్, సివిల్ సప్లయి ఆర్ ఐ డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. ఆ సంఘం డివిజన్ కమిటీ సమావేశం బుధవారం పట్టణకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖ ను పటిష్ఠం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్దనే వుంచుకున్నానని చెప్పారని ఇప్పుడు ఇంటర్, డిగ్రీ,పీజీ, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోవాలంటే ప్రభుత్వ ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికీ ఆర్టిఎఫ్, ఎంటీఎఫ్ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం లో గాని విద్యా శాఖ అధికారులకు కాని చీమ కుట్టినట్లు లేదన్నారు.తక్షణమే విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రయివేటు కళాశాలలో యాజమాన్యాలతో చర్చలు జరిపి, స్కాలర్ షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేసి సమ్మె విరమింపజేయాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ను సమికరించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యూమాన్, ప్రసన్న, వీరన్న సంపత్, మణి నాయక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధ్యాయులే ఆదర్శం

నవతెలంగాణ-చిలుకూరు



యువతకు విద్యను అందించే ఉపాధ్యాయులే ఆదర్శమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవనంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ఎస్‌జిటి టీచర్ పోస్టులకు ఎంపికైన వారిని చిలుకూరు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించి మాట్లాడారు. రిటైర్డ్ హెచ్‌ఎం ఎస్. కె హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుజ్జుల నర్సిరెడ్డి ఎస్ కే కన్నం సాహెబ్ కైలాస ఏడుకొండలు కొండా వెంకయ్య అలస కాని వెంకటయ్య ఎడవల్లి పుల్లారావు ఎస్కే సొందుమియా గంగిరెడ్డి నాగిరెడ్డి చేపూరి కొండలు ఎస్కే సాహెబ్ అలీ చిలువేరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల కు పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్ ,స్కాలర్ షిప్స్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఒక్క పక్కన విద్యార్థులు ఇబ్బందులు పడుతుండగా మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి కళాశాలలు నడిపిస్తున్నామని ,జీతాలు చెల్లించలేమని పేర్కొంటూ కళాశాలల బంద్ కు పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలి

- ప్రజావాణి లో 32 ధరఖాస్తులు స్వీకరణ
- గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వారం రోజుల్లో ప్రతి మండలంలో సన్న రకం వడ్లకి, దొడ్డు రకం వడ్లకి విడివిడిగా ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించాలన్నారు. జిల్లాలో పత్తి కొనుగోలు చేసేందుకు ఏడు మిల్లులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిల్లులకు కూడా సూచనలు చేశామని, రైతులను ఇబ్బందులు గురిచేయకుండా కొనుగోళ్లు చేసేలా అధికారులు చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎమైనా అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తేమ కొలిచే యంత్రాలు, పాడి క్లీనర్స్ లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలకి సంబంధించి క్షేత్ర స్థాయి లో పర్యటన లు చేస్తూ మండల స్థాయి బృందాలతో కలిసి ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ లు ఏర్పాటు చేయుటకు జీవో విడుదల చేసిందన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ కమిటీలు త్వరగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కింద నియోజకవర్గానికి ఒక్క గ్రామం, ఒక్క వార్డు సర్వే పూర్తి చేసి ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయటం జరుగుతుందన్నారు. మిగిలిన గ్రామాలలో కూడా త్వరలో సర్వే జరుగుతుంది కాబట్టి అధికారులు జిల్లా మొత్తానికి సర్వేకి సంబంధించి ప్రణాళికలు యుద్ధప్రతిపాదికన సిద్ధం చేయాలని సూచించారు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేస్తూ పరిష్కరించాలని అన్నారు. నేటి ప్రజావాణి లో భూ సమస్య లకి సంబదించి 9 ధరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి 6,డిఆర్‌డిఎకి 3 ధరఖాస్తులు, వ్యవసాయ శాఖకి 3 ధరఖాస్తులు,డి డబ్ల్యూఓకి 2 ధరఖాస్తులు,ఇతర శాఖలకి సంబంధించి 9 ధరఖాస్తులు, మొత్తం 32 ధరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోడీఆర్‌డీఏ పీడీ వివి అప్పారావు, డీపీఓ నారాయణ రెడ్డి, డీఎంహెచ్ ఓ కోటాచలం, డీఈఓ అశోక్, డీసీఓ పద్మ, డీఏఓ శ్రీధర్ రెడ్డి,సంక్షేమ అధికారులు శంకర్, లత,జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ, సామాజిక సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావిస్తా

- నల్లగొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ ,సామాజిక సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావిస్తానని నల్లగొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్ సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీగా పనిచేసిన పీరియడ్ లో సామాజిక స్పృహ గల సంఘం గా యుటిఎఫ్ తో కలిసి నల్లగొండ జిల్లాలో యురేనియం తవ్వకాల గూర్చి శాసనమండలలో ప్రస్తావించానని గుర్తు చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో పరిశుభ్రత నిర్వహణకు పారిశుధ్య కార్మికుల కోసం పదేపదే ప్రస్తావించడం వలన వారి నియామకం జరిగిందని తెలిపారు. శాసనమండలిలో క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తున్నానని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక తరగతులు ప్రవేశపెట్టే విధానాన్ని కౌన్సిల్లో వ్యతిరేకించడం జరిగిందని తెలిపారు .ఉపాధ్యాయ ఉద్యమం బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలన్నారు.ఈ కుబేరులో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి లో 30% పెరుగుదల లో తన కృషి ఉందని చెప్పారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే అమలుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డి ఏ లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్, ఎస్ నాగేశ్వరరావు, వీ రమేష్ ,సిహెచ్ రమేష్ ,డీ లాలు, కే పాండురంగ చారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్ సాంబయ్య, సభ్యులు టిఏ జనార్దన్ రావు ,ఆర్ శ్రీను, చందా శ్రీనివాసరావు, ఆర్ శ్రీనయ్య, శోభ, పి అభినవ్, బి ఆనంద్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 4 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధికరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం
- జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



స్పెషల్ సమ్మరి రివిజన్ 2025లో భాగంగా జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రం, హుజూర్ నగర్ నియోజకవర్గం లో 3 నూతన పోలింగ్ కేంద్రాలు మొత్తం 4 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కొత్త వాటిని కలుపు కొని జిల్లాలో 1205 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. సోమవారం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 89-హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా నూతనంగా మేళ్లచెర్వు మండలం దుబ్బాతండాలో ఒక నూతన పోలింగ్ కేంద్రం, చింతలపాలెం మండలం వజీనేపల్లి లో ఒక నూతన పోలింగ్ కేంద్రం, గరిడేపల్లి మండలం లో చిన్న గారకుంట తండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే రెండు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు చేసినట్టు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కొత్త వాటిని కలుపుకొని 311 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 90-కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఉన్న 296 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి నూతన, మార్పులు చేర్పులు జరగలేదన్నారు. 91-సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఉన్న 271 పోలింగ్ కేంద్రాలలో నాలుగు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు చేయటం జరిగిందని అలాగే 2 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పులు చేయటం జరిగిందని అన్నారు. 96-తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉండగా మద్దిరాల మండలం గుట్టకానితండాలో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసారని, ఒక పోలింగ్ కేంద్రం లోకేషన్ మార్పు చేయటం జరిగిందని తుంగతుర్తి నియోజకవర్గంలో కొత్త వాటిని కలుపుకొని 327 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ లు శ్రీనివాస్లు, వేణు మాధవ్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస రాజు, సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కోదాడ తహసీల్దార్ వాజీద్, హుజూర్ నగర్ తహసీల్దార్ నాగేందర్ , తుంగతుర్తి తహసీల్దార్ దయానందం, కాంగ్రెస్ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బీఆర్ఎస్ ప్రతినిధి సత్యనారాయణ, బీజేపీ నుండి హబీద్, బీఎస్పీ నుండి స్టాలిన్, వై ఎస్ ఆర్సీపీ నుండి రమేష్, ఎలక్షన్ డి టి వేణు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు

నవతెలంగాణ-గరిడేపల్లి



నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరస సభ్యులు వారిపెల్లి శేఖర్‌రావు అన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం బొమ్మ కంటి అంకయ్య అధ్యక్షతన నిర్వహించగా.. కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలు నియంత్రించడంలో పూర్తిగా పెట్టుబడ "దారులకే కొమ్ముకాస్తూ సామాన్యుల నడ్డి విరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ఎవరిస్తుందని మొన్న జరిగే ఎన్నికల్లో బిజెపికి చేదు అనుభవం ఎదురైనా తామే మనగాళ్లమని కుప్పలు చెప్పుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ మండల కమిటీ సభ్యులు డి బిక్షం ఒకటవ శాఖ కార్యదర్శి వీర రాఘవయ్య రెండవ శాఖ కార్యదర్శి బొల్లెపల్లి శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి తుమ్మల సైదయ్య యల్లావుల నారాయణ జుట్టుకొండ మట్టయ్య బి వెంకయ్య సైదులు మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు జుట్టు కొండ కలమ్మ బంగారు శ్రీనివాస్ ధనమూర్తి ఇండ్ల వెంకటేష్ వెంకన్న వీరస్వామి పాల్గొన్నారు

చెస్ ఆటతో విద్యార్థులకు మేధాశక్తి

- కోచ్ జిల్లేపల్లి జానయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



చెస్ ఆడటం ద్వారా విద్యార్థులలో మేధాశక్తి పెంపొందుతుందని సాయికుమార్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు జిల్లేపల్లి జానయ్య అన్నారు. సోమవారం స్థానిక బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి చెస్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అంకితం కాకుండా వారి దృష్టిని మళ్ళించడానికి చెస్ దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 4 నుండి 10వ తేదీ వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి చెస్ పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు జిల్లేపల్లి తనయ్, బామర్ లక్షిత్, జ్యోతుల రిషిక్రిష్ణ, గడ్డం జై సాకేత్ లు చెస్ పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని వారిని ఆయన అభినందించారు.

రసాబాసగా సహకార సంఘ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని యర్రవరం సహకార సంఘ సర్వసభ్య సమావేశం రసాబాసగా నిర్వహించి మధ్యలోనే వాయిదా వేశారు. సోమవారం గ్రామంలోని పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో సహకార సంఘ సమావేశం పిఎసిఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. రైతులందరూ సంఘ చైర్మన్ అవినీతిని ఎండగడుతూ నిలదీశారు. సంఘ సభ్యులకు అనుమతి లేకుండా సిఈఓని బెదిరించి నాలుగు లక్షల రూపాయలు వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘ గోడౌన్ నిర్మాణంలో చైర్మెన్ అవినీతికి పాల్పడి రూల్స్ విరుద్ధంగా కట్టుబడి చేశాడని ఆరోపించారు. తక్షణమే చైర్మన్ తొలగించవలసిందిగా కోరుతూ ఎగ్జిక్యూటివ్ బాడీ కి విన్నపం చేశారు. ఇదే విషయాన్ని డిసీఓ కి కూడా తెలియజేయవలసిందిగా కోరుతూ సంఘ సభ్యులు సమావేశాన్ని వాయిదా వేశారు. అంతేకాక సంఘంలో ధాన్యం,వస్తువుల కొనుగోలు లో కమిషన్లు తీసుకొని అవినీతికి పాల్పడ్డట్టు కూడా గత సీఈవో డీసీఓ కి విన్నవించినట్టు తెలిపారు. వెంటనే పై అధికారులు స్పందించి చైర్మన్ ను డిఫాల్ట్ చేయవలసిందిగా కోరుతూ ఆందోళన చేశారు. ఒకరిపై ఒకరు వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఆందోళన ఉధృతం కావడంతో పోలీసులు సమావేశం వద్దకు చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు.

సంక్షిప్త వార్తలు



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

మం డల కేంద్రంలోని తూర్పు బజారుకు చెందిన శివాలయం పూజారి పాలకుర్తి వెంకటేశ్వరరావు ఇ టీవల అనారోగ్యానికి గురై మరణించాడు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా సోమవారం బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు తాటికొండ సీతయ్య మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గుణిగంటి సంతోష్, తడకమల్ల రవికుమార్, బొంకూరి మల్లేష్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని ఏపూర్ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 2008-09లో 10 వ తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం అశ్వాక్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులు పుప్పాల మల్లయ్య , పజ్జూరి భిక్షం,నారాయణ రావు, సుదర్శన్, చంద్రశేఖర్ ,కిరణ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల మహేష్ ,నవీన్, మురళి, వీరభద్రి ,జనార్ధన్, కుంభం మహేష్, మున్న లింగస్వామి, యాదగిరి ,శ్రీను, నరసింహ, రషీద, ప్రశాంతి, మంజుల, మౌనిక, సరిత , జ్యోతి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నేటి నుండి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్టు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ దామచర్ల శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో దాదాపుగా లక్ష 86 వేల పశువులకు రేపటినుండి నవంబర్ 14 వరకు గ్రామ గ్రామాన పశువైద్య సిబ్బంది 46 బృందాలుగా ఏర్పడి ఈ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతులందరూ ఈ వ్యాధి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని నెల రోజులుగా జరిగే ఈ కార్యక్రమానికి సహకరించి తమ పశువులకు విధిగా ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని పేర్కొన్నారు.

అనుమతుల్లేని డీజే వాహనం సీజ్

నవతెలంగాణ-గరిడేపల్లి

అనుమతులు లేని డీజే వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చలకంటి నరేష్ తెలిపారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా డీజే బాక్సు తో పాదాచార్లకు భంగం కల్పిస్తూ ప్రజాశాంతికి ఆటంకం కలిగిస్తూ శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న లచ్య తండా గ్రామానికి చెందిన డీజే నిర్వాహకులు వాంకుడోత్ శ్రీకాంత్‌ను అరెస్టు చేసి, డీజే వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ లో తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

ప్రతి ఒక్కరూ మళ్లీ ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట



2019లో ఉన్న ఓటర్ జాబితా పూర్తిగా రద్దయినందున ప్రతి ఒక్కరూ మళ్లీ ఓటు నమోదు చేసుకోవాలని ఏపీయుఎస్, టీపీయుఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గాను సోమవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో గల సాయికృష్ణ నెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన సాయిరెడ్డి సర్వీస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్చి లో జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు సర్వీస్ సెంటర్ లో తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫామ్19,సర్వీస్ సర్టిఫికెట్ పైన ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ సంతకం చేసిన కాపీ,ఓటరు ఐడి,ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫొటో లు తీసుకొని సర్వీస్ సెంటర్‌లో ఇస్తే వెంటనే వివరాలు నమోదు చేస్తారని వివరించారు. నమోదుకు నవంబర్ 6వ తేది వరకు గడువు ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామమూర్తి, వారణాసి నర్సింహామూర్తి, కాసార్ల వెంకటరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, వేణు, కొత్తపెల్లి నవీన్ రెడ్డి, భగవాన్, సోమిరెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు మూడు రోజుల పోలీస్ కస్టడీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రభుత్వ భూములను ఇతరుల పేరిట బదిలీ చేసి ఆ భూములపై వచ్చిన రైతుబంధు పథకం డబ్బు కాజేసారన్న ఆరోపణలపై అరెస్ట్ అయిన తహసీల్దార్ జయశ్రీని మూడు రోజుల పోలీస్ కసడీకి కోర్టు అనుమతించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ షకీల్ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం.. తహసిల్దారు జయశ్రీని తదుపరి విచారణ కోసం పోలీస్ కస్టడీ అనుమతించాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. హుజూర్‌నగర్ న్యాయమూర్తి సెలవులో ఉండడంతో కోదాడ కోర్టులో సీఐ చరమందరజు పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి మూడు రోజుల పోలీస్ కస్టడికి అనుమతించారు. జయ శ్రీ వేసిన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు.

పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని కుడ కుడ లో నివసిస్తున్న పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, తమపై మా పార్టీపై పనిగట్టుకొని కొందరు కిరాయి వ్యక్తులు,వారి వెనుక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులపైచర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం హుస్సేన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కే సయ్యద్ హుస్సేన్,పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగయ్య, ఎస్కే సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా కోశాధికారి జయమ్మ, సహాయ కార్యదర్శి సంతోషి, పద్మ, గౌరమ్మ, పద్మ, మోహన్, అంజయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

17న చీఫ్ మినిస్టర్స్ కప్ టార్చ్ ర్యాలీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సీఎం కప్ 2024 నిర్వహణలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలో నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ ఈ నెల 17న సూర్యాపేట జిల్లాకు రానున్నట్టు జిల్లా యువజన క్రీడల అధికారి జి.రాంచందర్ రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 17న మధ్యాహ్నం 12:00 గంటలకు ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల నుండి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా, కొత్త బస్టాండ్ వరకు టార్చ్ ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. యదాద్రి భువనగిరి జిల్లా నుండి సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న టార్చ్ ర్యాలీ టీమ్ కు స్వాగతం పలకడానికి జిల్లాలోని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, పీఈటీ సంఘం ఉపాధ్యాయలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగ సంఘల ప్రతినిధులు ఉత్సాహవంతులైన యువతీయువకులు 14 సంవత్సరాలు పైబడినవారు అందరూ పాల్గొనాలని పేర్కొన్నారు.

మందుల భాను కిరణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ద్వితీయ పుత్రుడు మందుల భాను కిరణ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం చౌరస్తాలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు బాణ సంచాలు కాల్చి పుట్టినరోజు కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, నియోజకవర్గ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, నాయకులు పత్తేపురం సుధాకర్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తమతో కలిసి చదువుకున్న తమ బాల్యమిత్రుడు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి బాల్యమిత్రులు అండగా నిలిచారు. మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన సద్దల తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా తనతో అన్నారం పాఠశాలలో కలిసి పదవ తరగతి చదువుకున్న 1995-96 బ్యాచ్ మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.36 వేలు, 50 కేజీల బియ్యం సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు వెంకన్న, నాగయ్య, నగేష్, కృష్ణ, ఉపేందర్ రెడ్డి, జానకిరాములు, ప్రభాకర్, ఉపేంద్ర, మంగమ్మ, శిరీష, వసంత పాల్గొన్నారు.

కుల గణన పట్ల.. బీసీ సంఘాలు హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో కులగనన చేపట్టాలన్న సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయ నాయుడు రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్ సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు సోమవారం జరిగిన విలేకరల సమావేశంలో వారు మాట్లాడుతూకులగనన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 ని విడుదల చేయటం అనేది బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు గత కొన్ని దశాబ్దాలుగా బిసి కుల గణన చేపట్టాలని జనాభా దామాషా పద్ధతిలో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు బడ్జెట్లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసిన ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు 1931 తరువాత ఇప్పటివరకు జరిగిన జనగణనలు అన్ని ఆర్థిక సామాజిక గణానాలు మాత్రమే అన్నారు బీసీ కులగణన చేపట్టారని ప్రభుత్వ నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు దీంతో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయం జరుగుతాదని వారు తెలిపారు.

సంపూర్ణ మద్యపాన నిషేధం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



కాంప్లికేటెడ్ విలేజ్‌గా పోలీస్ రికార్డుల్లో ఉన్న గట్టికల్లు గ్రామం ఐక్యతకు, శాంతికి మారుపేరు అని నిరూపించారు. సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా చరిత్ర సృష్టించడంలో ఉద్యమించిన గట్టికల్లు గ్రామ ఉద్యమకారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు . అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేసేందుకు కొనసాగిన ఉద్యమం 12 రోజుల్లోనే గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలులోకి రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మహాకార్యానికి సహకారం అందించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, సూర్యాపేట ఎక్సైజ్ సిబ్బందికి, ఆత్మకూర్ ఎస్ మండల పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు అందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమానికి ఎలాంటి ఘర్షణలు లేకుండా స్వతహాగా బెల్ట్ షాపులు బంద్ చేసిన బెల్ట్ షాపుల వారందరినీ అభినందించారు.

ధర్మకర్తల మండలకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కోదాడరూరల్

ధర్మకర్తల మండలకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి తుమ్మల వెంకట చలపతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.అనంతగిరి మండలం లోని రఘునాథ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, కోదాడ మండలంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, కోదాడ టౌన్‌లో గల గుంటి రఘునాథ స్వామి స్వామి దేవాలయం ఈ దేవాలయాలకు ధర్మకర్తలుగా నియామకము కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. సహాయ కమిషనర్ దేవదాయ ధర్మదాయ శాఖ నల్గొండ కి ఈనెల 30వ తారీఖు లోపల దరఖాస్తులు చేసుకొనవలసినదిగా కోరారు.

డబుల్ బెడ్రూంలను పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మెల్యే, ఎమ్మార్వోలకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి అయినవి ఇండ్ల పంపిణీ కోసం ప్రజల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు కానీ పంపిణీ చేయలేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు సభ్యులు లక్ష్మయ్య దుబ్బాక జగన్. నాయకులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 21,22,23 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న అఖిల భారత మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర నాల్గో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర నాల్గో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, హత్యలను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో చర్చించి, భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మున్సిపల్ అధ్యక్షురాలు ఎమ్‌డి.అర్షియా, జిల్లా కమిటీ సభ్యురాలు దొడ్డ ఆండాలు, రేష్మ, జయమ్మ యాదమ్మ శారద పాల్గొన్నారు.

రైతు భరోసా అందేదెప్పుడో.. ?

- కొన్ని రోజుల్లో ముగియనున్న ఖరీఫ్ సీజన్
- ఇప్పటికీ అందని పెట్టుబడి సాయం
- భిన్న అభిప్రాయాలు ఓవైపు.. నిధుల భారం మరోవైపు
- అదిగో.. ఇదిగో.. అంటూ కాలం ఎల్లదీస్తున్న ప్రభుత్వం
- రైతులకు తప్పని ఎదురు చూపులు



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు బంద్ అయినట్లేనా అంటే.. చాలామంది నిపుణుల నుంచి అవుననే సంకేతాలు వస్తున్నాయి. ఖరీఫ్(వర్షాకాలం సీజన్) ముగియడానికి ఇంకా కొద్ది రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ సమయంలో ప్రభుత్వం సర్వే ఎప్పుడు పూర్తి చేయాలి ? ఎప్పుడు రైతుబంధు నిధులు విడుదల చేయాలి. గత ప్రభుత్వాల్లో కొనసాగిన రైతుబంధు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తదా ? లేదా ? అనేది సందిగ్ధంలో పడింది. గుట్టలకు చెట్లకు పుట్టలకు రోడ్లకు ఇటుక బట్టీల స్థలాలకు వెంచర్లకు రైతుబంధు పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు వృధా చేసిందని గతంలో కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత పార్లమెంట్ ఎన్నికల ముందు రైతుబంధులో మార్పులు చేయాలని ప్రస్తుతం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పేర్కొన్నప్పటికీ.. దానిపై నేటికి ఎలాంటి ప్రకటన లేదు. రైతుబంధును ప్రభుత్వం రైతు భరోసా పేరుతో మండల స్థాయిలో రైతుల అభిప్రాయాలు తీసుకుంది. రైతుబంధులు పెట్టి రుణమాఫీపై దృష్టి సారించి ప్రభుత్వం రైతు భరోసాలు పట్టించుకోకపోవడంతో రైతులకు పెట్టుబడి సాయం అందకుండా పోయింది రుణమాఫీ విషయంలో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రభుత్వం అధికారుల నుంచి నివేదికలు తీసుకొని రైతులకు భరోసా కల్పించకపోవడం ఎంతవరకు సమాజం అని రైతులు రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

రైతు భరోసా కోసం రైతుల ఎదురుచూపులు

ప్రభుత్వం వ్యవసాయ పెట్టుబడులకు రైతులకు భరోసా కల్పించకపోవడంతో రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వానకాలం సీజన్ ముగియ వస్తున్నా.. నేటికీ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించలేకపోయింది. రైతుభరోసా ఎన్ని ఎకరాలకు ఇవ్వాలి అనే దానిపై కటప్ ప్రకటించవలసి ఉంది. అప్పటి ప్రభుత్వం భూమి ఎంత ఉన్నా ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం ఎంతవరకు తగ్గించాలి, ఎన్ని ఎకరాలకు ఇవ్వాలని తేల్చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం డైలమాలో ఉన్నట్లు తెలుస్తోంది.

అభిప్రాయాలు ఓవైపు.. నిధుల భారం మరోవైపు..

ప్రభుత్వం సేకరిస్తున్న అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. కొంతమంది 10 ఎకరాల వరకు రైతు భరోసా కల్పించాలని, మరికొంతమంది 15 ఎకరాల వరకు, 5 ఎకరాల వరకు ఇవ్వాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించలేదు. ఈ ఖరీఫ్లో భారీ వర్షాలతో రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో.. ఈ రెండు సీజన్లో రైతుభరోసా నిర్ణయం జరుగుతుందా లేక వాయిదా వేస్తారా అని అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి దసరా లోపు రైతు భరోసా రైతు ఖాతాలో వేస్తున్నామని చెప్పినప్పటికీ రైతు ఖాతాలో పడకపోవడంతో రైతులలో నిరాశ ఎదురయింది.

ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాలో వెయ్యాలి: వైస్ ఎంపీపీ పాక వెంకటేశం



ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ, రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా 60 శాతం రైతులకు రుణమాఫీ జరగలేదు. రైతు పండించిన ప్రతి గింజకు అదనంగా బోనస్ ఇవ్వాల్సిందే. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 11సార్లు రైతుబంధు, సంవత్సరానికి రెండు పంటలకు రైతుబంధు ఎలాంటి చరతులు లేకుండా రైతు ఖాతాలో వేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి



ఈ వానకాలం వర్షాలు ఆలస్యంగా రావడం, సెప్టెంబర్ నెలలో అధిక వర్షాలు కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పెట్టుబడి సాయం అందక ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీకి డబ్బు తెచ్చిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. ఎన్నికల ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలి.

రైతు భరోసా, రుణమాఫీ అందక రైతులకు తీవ్ర ఇబ్బందులు: రైతు సంఘం నాయకులు ప్రసాదం విష్ణు

త్వరలో యాసంగి సీజన్ రాబోతున్నా ప్రభుత్వం ఇంకా రైతులకు ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేదు. ఎకరానికి రూ.15,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలు గడుస్తున్నా ఇవ్వకపోవడం దారుణం. రైతులందరికీ రుణమాఫీ కాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతు కే జెండగే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించి మాట్లాడారు. భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో పందుల పెంపకం కోసం 264 సర్వే నెంబర్లు ఖాళీ స్థలానికి కేటాయించాలని ఎరుకల కులస్తులు వినతిపత్రం అందజేశారు. రామన్నపేట గ్రామంలో అంబుజా సిమెంట్ లిమిటెడ్ ఫ్యాక్టరీని నిలుపుదల చేయాలని కోరుతూ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. రామన్నపేట మండలంలోని దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం గ్రామాల రైతులు అసిఫ్‌నగర్ కాలువ నీటిని రెండు మూడు రోజులు నిలుపుదల చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 18 దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 6, జిల్లా పంచాయతీ అధికారి 4,జిల్లా ఎంప్లాయ్‌మెంట్ 3 డీఈఈ హౌసింగ్, మున్సిపాలిటీ, అటవీ శాఖ, పోలీస్ శాఖ,ఆరోగ్యశాఖ నుండి ఒక్కొక్కటి చొప్పున వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



రైతులు తమ పంటను మార్కెట్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి ధాన్యం తూకం వేసిన మూడు రోజులలో డబ్బులను రైతు ఖాతాలో వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజా, ఎమ్మార్వో మందాడి మహేందర్ రెడ్డి,ఏడిఏ వెంకటేశ్వర్లు, ఏవో శైలజ. పిఏసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, డైరెక్టర్లు లు రామ సానీ చంద్రశేఖర్ రెడ్డి , మద్ది చంద్రారెడ్డి, కుసుకుంట్ల అలివేలు మంగ కొండల్ రెడ్డి,ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, నల్ల. కిష్టమ్మ, ఉండాటి మల్లేష్, ఎడ్ల సహదేవ్ కంబాలపల్లి సత్తయ్య, గుర్రం నర్సిరెడ్డి నాయకులు పట్టణ మండల అధ్యక్షులు భారత లవ కుమార్, పాక మల్లేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మరి నర్సింహారెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులుసామ మధుసూదన్ రెడ్డి, దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, నాయకులు అంబరీష్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దసరా సందర్భంగా సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీఎంతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని కూడా బీర్ల ఐలయ్య వారి నివాసాల్లో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ యగ్గే మల్లేశం టీపీసీసిజనరల్ సెక్రెటరీ జనగాం ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

17న సీఎం కప్ ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి

సీఎం కప్ 2024 నిర్వహణలో భాగంగా ఈ నెల 17న రాష్ట్రంలోని 33 జిల్లాలలో టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సోమవారం కె.ధనంజనేయులు ప్రకటనలో తెలిపారు. జనగాం జిల్లా నుంచి యాదాద్రి-భువనగిరి జిల్లాకు టార్చ్ వస్తున్న సందర్భంగా క్రీడాకారులు ఒలంపిక్ అసోసియేషన అధ్యక్షులు, కార్యదర్శులు, పిఈటి లు, పీడీలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఎన్‌సిసి స్కాట్ ఖేలో ఇండియా స్టూడెంట్స్ కోచ్ యువత విద్యార్థులు అందరూ పాల్గొని టార్చ్ ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ ర్యాలీలో భాగంగా ఉదయము 8గంటలకు పరుగు జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఆఫీస్ నుండీ ప్రారంభమవుతూ భోనగిరి ఖిల్లా వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ శ్రేణుల శుభాంకాంక్షలు

రాజపేట: దసరా శుభాకాంక్షలు తెలుపుతూ అలై బలై కార్యక్రమంలో కాంగ్రెస్ రాజపేట మండల ముఖ్య నాయకులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కలిశారు. రాజపేట తాజా మాజీ సర్పంచి సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, రైతు మండల కోఆర్డినేటర్ గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి నాగిర్తి రాజిరెడ్డి, సురేష్, రాంగోల శ్రీనివాస్, రాజపేట మండల నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ రెడ్డిని భువనగిరి సింగిల్ విండో మాజీ చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉడత శారద ఆంజనేయులు, మాజీ పాల సంఘం చైర్మెన్ జిల్లా నరసింహలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపూర్ గ్రామం బస్వాపూర్ రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న సందర్భంగా మా గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామంలో మిగిలి ఉన్న పట్టా కబ్జా భూముల నష్టపరిహారం త్వరగా ఇప్పించే విదంగా కృషి చేయాలని కోరారు. హుస్నాబాద్ కేటాయించిన పునరవసంలో రోడ్లు మంచినీటి వసతి మొదలైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

స్థలం కబ్జా చేశారని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో పేదల ఇండ్ల స్థలాలకు కేటాయించిన భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేశాడని ఆరోపిస్తూ సోమవారం లబ్దిదారులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పుట్టపాక గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 284లో 64 మంది పేదలకు 2006లో ఒక్కొక్కరికి 3సెంట్లు చొప్పున పంపిణీ చేశారని పేర్కొన్నారు. కబ్జాకు గురైన భూమిని తిరిగి తమకు అప్పగించాలని కోరారు. ఫీల్డ్‌కి వెళ్లి పూర్తి సమాచారం అందజేయాలని తాసీల్దార్ ఎంఆర్‌ఐని ఆదేశించారు. వినతి పత్రం అందజేసిన వారిలో జి.శ్రీను, చెన్నా సురేష్, సిహెచ్ సాయమ్మ, ఇంజమూరి మల్లమ్మ ఉన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా మిట్ట శంకరయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడం మహాసభ, మండల కార్యదర్శి దుపటి వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గుండ్లగూడెం సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా మిట్ట శంకరయ్య, సహకార కార్యదర్శిగా చెక్కిళ్ల ఉపేంద్రలని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జూకంటి పౌలు, సభ్యులు మిట్ట బిక్షపతి, లక్ష్మి విజయలక్ష్మి, గౌరమ్మ అంజమ్మ లలిత, పరశురాములు, మల్లేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

పౌరహక్కుల ఉద్యమకారుడు, ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ సంపూర్ణ వికలాంగుడైన జీఎన్.సాయిబాబా మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ సమావేశం ఎమ్‌డి.పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా 90శాతం అంగవైకల్యంతో ఉన్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, వికలాంగుల సమస్యలపై పోరాడిన వ్యక్తి అన్నారు. సాయిబాబాను అర్బన్ నక్సలైట్‌గా ముద్రవేసి కేంద్ర ప్రభుత్వం జైలులో నిర్బంధించడం దారుణమన్నారు. సరైన వైద్యం అందించలేదన్నారు. పలుమార్లు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నా సరైన వైద్యం అందించకపోవడంతో సాయిబాబా మరణించారని తెలిపారు. ఆరోగ్యం పూర్తిగా క్షీణించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దుర్మార్గ పద్ధతులే కారణమన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యురాలు అవ్వారు రామేశ్వరి, నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను, పర్నె ధర్మారెడ్డి, ఎర్ర ఊషయ్య, బొడ్డు అంజిరెడ్డి, చీకూరి ఈదయ్య, చింతకింది పాండు, తొర్పునూరి మల్లేశ్, బొమ్మకంటి కృష్ణ, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, కొంగరి కనకయ్య, నెల్లికంటి నర్సింహ, కలకుంట్ల శివ పాల్గొన్నారు.

ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూపంపిణీ నిషేధం ఎత్తివేసి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 259లోని 700 ఎకరాలకుపైగా ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామంలో భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి 3ఎకరాలు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ 10వ మహాసభ సీనియర్ కొండ అశోక్ అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై, మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ వాగ్దానాల ప్రకారం ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్, అందరికీ రుణమాఫీ వెంటనే ఇవ్వాలని, గ్రామంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని ప్రతి కుటుంబానికి 259 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూములలో 200 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని సూచించారు. ప్రజలు తమ సమస్యని ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని పంచాయతీ కార్యదర్శులను అడిగితే నిధులు లేవని సమాధానం తప్ప పరిష్కారం చేసే పరిస్థితులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే సర్పంచుల, ఎంపీటీసీల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రభుత్వ హామీల అమలుకై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నాగమణి, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ , కొండ లక్ష్మయ్య , కాసారం మల్లయ్య , కొండ హైమావతి, కూకుట్ల చొక్కాకుమారిలు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించను: ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట



తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ ప్రజలకు కష్టం కలిగించినా.. ఇబ్బంది కలిగించినా సహించేది లేదని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూస బాల కిషన్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు ఆయన పాల్గొని శు భాకాంక్షలు తెలిపి మాట్లాడారు. పూస బాలకిషన్ తనకు మంచి స్నేహితుడని, అంకుటిత దీక్షతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఆయన అన్నారు. జిల్లా మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యలను వివరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, మహమ్మద్ జమీరోద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, రామిణి రమేష్, ఎండి రెహాన్, ఎండి అక్రమ్, కేశ కిరణ్, బట్టే సంతోష్, కోట సుధాకర్, గుత్త నరసింహారెడ్డి, పిట్ట రామిరెడ్డి, పూస బాల నరసింహ, గంప రామచంద్ర రెడ్డి, వెంకటేశం, యాదయ్య తదితరులున్నారు.

సిమెంట్ పరిశ్రమ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి

- అఖిలపక్ష నాయకులు మేక అశోక్ రెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

ఆదాని-అంబుజా సిమెంటు పరిశ్రమను వ్యతిరేకిస్తూ పర్యావరణ పరిరక్షణ వేదిక, అఖిలపక్షాల ఆధ్వర్యంలో సదస్సును జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రహదారి బంగ్లాలో ప్రత్యేక విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15న రహదారి బంగ్లాలో నిర్వహించే సదస్సుకు ప్రతి గ్రామం నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సిమెంట్ కాలుష్య పరిశ్రమ నుండి వచ్చే ముప్పును అవగాహన చేసుకుని, ఐక్యంగా ఉద్యమించాలని వారు సూచించారు. అడ్డుకోవడం కోసం వెనకాడితే, అసలు జీవనమే లేకుండా పోతుందని వారన్నారు. ఈ సమావేశంలో నాయకులు జెల్లెల పెంటయ్య, గంగుల వెంకట రాజారెడ్డి, యండి రెహాన్, ఫజల్ బేగ్, బొడ్డుపల్లి వెంకటేశం, నాజర్, జమీరొద్దీన్ పాల్గొన్నారు.

ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

తెలంగాణలో ఉన్న ప్రయివేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక బంద్‌ను నిర్వహిస్తున్నామని ప్రయివేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం కళాశాల బంద్‌ను నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేశారు. తమ కళాశాలల కోసం విడుదల చేసిన టోకెన్లు మొత్తం సుమారు రూ.1200 కోట్లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు ఉండడంతో కళాశాలలో నడిపేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కళాశాలలను నిర్వహించలేక విదిలేని పరిస్థితిలో కళాశాలలకు ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు నిరవధిక బందును చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాశాలల యాజమాన్యాలు నిర్ణయం చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి, అధ్యాపకులు నవీన్, బాలేశ్వర్, వెంకటరమణ, శ్రీధర్, వెంకటేష్, ఖలీల్, సుధా కిషోరి, స్వాతి పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన దుర్గామాత నిమజ్జనం



నవతెలంగాణ-బొమ్మలరామరం

నవరాత్రులు పూజలందుకున్న దుర్గాదేవి నిమజ్జనోత్సవం ఆదివారం నిర్వహించారు. మండలంలోని బొమ్మలరామారం, మార్యాల, తిమ్మాపూర్, నాగినేనిపల్లి గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద ప్రత్యక్ష పూజలు చేశారు. ముక్కుపుడక, గాజులు, చీరలు, వేలం వేశారు. దుర్గామాత మండపాలను ఏర్పాటు చేసి రోజుకో రూపంలో అమ్మవారికి ప్రత్యక్ష పూజలు చేశారు. భవాని మాలాదారులు మండపాల వద్ద పూజలు హెూమయజ్ఞలు చేశారు. మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆదివారం రోజున మహిళలు, పురుషులు, శోభయాత్రలో చేసిన ప్రదర్శనాలు అలంకరింపజేశారు. ప్రదర్శనంగా తీసుకెళ్లి అమ్మవారి ప్రతిమాలను పవిత్ర గోదావరినదిలో నిమర్జనం చేశారు.

పెన్షన్ పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- ఈ నెల 25 నుంచి ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర 4వ మహాసభలు
- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్




నవతెలంగాణ-యాదగిరి గుట్ట

పెన్షన్ రూ.6వేలకు పెంపు, ప్రతి నెల మొదటి వారంలో పెన్షన్ చెల్లించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం యాదగిరిగుట్ట మండల మహాసభ స్థానిక ఎమ్మార్వో ఆఫీస్‌లో మెరుగు బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించడం కోసం అక్టోబర్ 25-26 తేదీల్లో రాష్ట్ర 4వ మహాసభలు సుందరయ్య భవనంలో జరుగుతున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు అనంతరం మండల కమిటీ ఎన్నుకోన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుర్పంగ ప్రకాష్ ,గౌరవ అధ్యక్షులు పోశెట్టి ,అధ్యక్షులు మెరుగు బాబు ప్రధాన కార్యదర్శి సీకా నరసింహ ఉపాధ్యక్షులు రంగసంతు, ఉపాధ్యక్షురాలు ఆర్ రాణి ,సహాయ కార్యదర్శులు గా రాజు ,ఎస్.కె.మునీర్ కమిటీ సభ్యులు విజయ్ కుమార్, హరి, గౌరీ, పుచ్చల లక్ష్మీనారాయణ, విజయ్, మెరుగు వెంకటేశం, పి మహేష్, బి కనకయ్య, బాలయ్య, కర్రి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనిల్ కుమార్‌కు సిల్వర్ మెడల్

- 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్‌లో అంబోజుకు సిల్వర్ మెడల్

నవతెలంగాణ-భువనగిరి



మలేషియాలోని కౌలానాపూర్ ఎంఎస్ఎన్ స్టేడియంలో జరిగిన 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో ఇండియా టీం తరఫున పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ ఆంబోజు అనిల్ కుమార్ 4ఐ 400 మీటర్ల రిలే పరుగులులో వెండి పతకం సాధించారు. ఈ సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ శర్మ, సెక్రెటరీ రాంగోపాల్ శర్మలు ఆంబోజు అనిల్ కుమార్‌ను అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆంబోజును టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పేర బోయిన నరసింహ ముత్యాల జలంధర్, పలువురు క్రీడాకారులు క్రీడాభిమానులు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | అక్టోబర్ 15, 2024 | www.navatelangana.com

వస్తువుల నాణ్యతా ప్రమాణాలు గమనించాలి

- వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్



నవతెలంగాణ-భువనగిరి

ఏదైనా వస్తువు కొనాలంటే దాని యొక్క నాణ్యతా ప్రమాణాలను వినియోగదారులు తప్పనిసరిగా గమనించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. సోమవారం "ప్రపంచ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం" సందర్భంగా ఆయన వినియోగదారులకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. మన దేశంలో ఐఎస్ఐ మార్క్, బిఐఎస్ మార్క్, ఆగ్ మార్క్, ఎఫ్‌పిఓ మార్క్ లాంటి ప్రభుత్వ సంస్థల పర్యవేక్షణలో వస్తువుల తయారీ మరియు నాణ్యతా ప్రమాణాలను ఆయన అన్నారు. ప్రతి వస్తువు యొక్క బాక్స్ లపై మార్కులను చూసి కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం, వస్తువుల నాణ్యతా ప్రమాణాల పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, నకిలీ వస్తువులు అమ్మే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దుర్గామాత ఉత్సవాల్లో ..ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని స్థానిక వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దసరా ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత విగ్రహ ఉత్సవాల్లో సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శోభయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయని మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, పసునూరి యుగంధర్ రెడ్డి ఆర్యవైశ్యుల సంఘం నాయకులు నీలం లక్ష్మయ్య, బచ్చు వెంకటేశ్వర్లు, ఆకుతోట లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు ధనయ్య, కార్యదర్శి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు, జనార్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని ముద్దాపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూది నర్సిరెడ్డి దసర పండగ రోజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తి రెడ్డి, భూక్యా భీమా నాయక్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, వాకిటి అనంత రెడ్డి, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ, పల్లెర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రీడా కిట్ పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఇందుర్తి గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ ఆధ్వర్యంలో యువతకు,విద్యార్థులకు క్రికెట్,వాలీబాల్ కిట్ లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అంతేకాకుండా క్రీడలు గ్రామాల మధ్య యువకుల మధ్య ఐక్యతను చాటుతాయని అన్నారు.విద్యతోపాటు యువత,విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అశోక్ గౌడ్,గణేష్,శివ,రఘు,హుస్సేన్ యాసిన్, తదితరులు, పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

స్థానిక ఫెయిత్ బంజారా అనాధాశ్రమంలో సోమవారం ఇస్లావత్ ధర్మానాయక్, దానియేలు జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం చేశారు. అదేవిధంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్ మాట్లాడుతూ అన్నదానం గొప్పదని అన్నారు. ప్రతి ఒక్కరు సేవగుణం కలిగి ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

వరంగల్ జిల్లా దేశాయిపేట వద్ద ఉన్న సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు.ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తు పట్టణంలోని సాగర్ రోడ్డులో గల పూలే విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సంఘసంస్కర్త,బడుగు బలహీన వర్గాల పెన్నిధి తన జీవితాన్ని పేద వర్గాలకు అంకితం చేసిన మహనీయుని విగ్రహాన్ని కూల్చడం మూర్ఖపు చర్యగా అభివర్ణించారు.ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి ఎం.డి ఫారూక్,దేవతల సైదులు,నామ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య స్నేహితుని కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహకారం

నవతెలంగాణ-చండూరు

ఇటీవల మృతి చెందిన చండూరు పట్టణ వాస్తవ్యులు చెరుపల్లి రాజు కుటుంబానికి బాల్య స్నేహితులు సోమవారం రూ. రూ.31,500 ఆర్థిక సహకారం అందించారు. ఈనెల 4న చండూరు పట్టణానికి చెందిన చెరుపల్లి రాజు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. పత్రికా విలేకరిగా, చండూరు గ్రంథాలయ నిర్వాహకుడిగా రాజు పలు సేవలందించారు. 1989-91 బ్యాచుకు చెందిన చండూర్ డాన్ బోస్కో కళాశాల స్నేహితులు రూ.31500 సోమవారం హైదరాబాదులో జరిగిన దశదినకర్మ సందర్భంగా సోదరుడు సదానందంకు అందజేశారు. రాజు స్నేహితులు డాక్టర్ సచ్చిదానంద, ఎస్. లింగారెడ్డి, గిరిధర్, పృథ్విధర్, వెంకన్న తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

రక్త దాన శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా శ్రీ ఆయుష్మాన్ భవ ఫౌండేషన్ (మిత్రబృందం) ఆధ్వర్యంలో సోమవారం రక్తదానం శిబిరం నిర్వహించారు పట్టణంలోని బంగారిగడ్డలో రక్తదానం శిబిరం నిర్వహించగా 32 మంది యువకులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అత్యవసర పరిస్థితిలో ఉచితంగా అందించనున్నారు. ఈ శిబిరాన్ని చిలుకూరి బాలు ప్రారంభించారు యువకులు రక్తదానం చేయడంలో ముందుండాలని ఆపదలో ఉన్న పేదవారికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఓసారి రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం తయారవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, ఎండి మొయిజ్, ఫయాజ్,మహ్మద్ షఫీ, షైక్ మునీర్, రహీం, ఖాజా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వ నమోదు చురుకుగా సాగుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి తుళ వీరేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని విమర్శించారు.బీఆర్ఎస్ కనుమరుగైందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు నకిరేకంటి మొగులయ్య, నాయకులు మండల వెంకన్న, చినేని జాని, మైల శ్రీనివాస్, బ్రహ్మదేవర రవి శంకర్, నడికుడి నవీన్, సిద్దోజు ఉపేంద్రచారి, బోణగిరి వెంకటేశ్వర్లు, నారగొని వెంకటేశ్వర్లు, యణాల శ్రీనివాస్ రెడ్డి, చనగానీ రాములు, బండమిది శ్రీకాంత్ పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

పట్టణానికి చెందిన చిత్రగంటి ప్రభాకర్ గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు.ప్రభాకర్ మృతి చెందిన విషయాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెలియజేశారు. వెంటనే మంత్రి రూ. లక్ష ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి కృష్ణ చేసిన తదితరులు పాల్గొన్నారు.

పట్టణ స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార వేగాన్ని పెంచాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
- 19 నాటికి మండల, గ్రామ వారీగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల జాబితా సిద్ధం చేయాలి
- ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన చోట లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ స్థాయిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం బాగున్నప్పటికీ, పట్టణస్థాయిలో దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన ఎల్ ఆర్ ఎస్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, తదితర అంశాలపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో టెలికాన్ఫరేన్స్ నిర్వహించారు.కొండమల్లేపల్లి వంటి గ్రామీణ మండలంలో గత వారం వెయ్యి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో దరఖాస్తుల పరిష్కార వేగం పెంచాలని, వీటి విషయంలో నిర్లక్ష్యం చూపిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ సమన్వయంతో ఒక చోట కూర్చొని దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని చెప్పారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకుల్లో మార్టిగేజ్‌లో ఉండి రిలీజ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల లబ్ధిదారుల జాబితాను మండలాలు ,గ్రామాల వారిగా శనివారంలోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ, మున్సిపాలిటీ వార్డుల వారిగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట పారదర్శకంగా లబ్ధిదారుల గుర్తింపు పూర్తిచేయాలని, 10 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాలకు దాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం వస్తే తక్షణమే టార్పాలిన్లు కప్పాలని,ఎట్టి పరిస్థితులలో వర్షానికి ధాన్యం తడవకూడదని ఈ విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం లారీలో లోడ్ అయ్యే వరకు రైతులు అక్కడే ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఇంకా బాగా పనిచేసి ధరణి దరఖాస్తులను పూర్తి చేయాలని, ప్రత్యేకించి తిరుమలగిరి సాగర్ లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు కింద సర్వే ,సబ్ డివిజన్ రికార్డ్ వంటి పనులనుంటిని నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ టెలికాన్ఫెరెన్స్ లో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఇంచార్జ్ ఆర్ డి ఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్ డి ఓ శ్రీరాములు, చండూర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నాగరాజు మృతి





ఫైల్ ఫొటో..

- నాగరాజు మరణం ఖరీదు రూ.16 లక్షలు

నవతెలంగాణ-శాలిగౌరారం

తిరుమలగిరి ఎస్ఐ కొట్టాడని మనస్థాపానికి గురై ఈ నెల 4వతేదీన ఉరేసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్న టిప్పర్ డ్రైవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం ...మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన శెనిగ నాగరాజు (37) సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని బాలాజీ క్రషర్ మిల్లులో టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. క్రషర్ మిల్లు యజమాని గొలుసుల వెంకన్న, నాగరాజుకు రెండు నెలల జీతం ఇవ్వాల్సి ఉండగా. ఇటీవల నాగరాజు వెంకన్నకు ఫోన్ చేసి జీతం డబ్బులు ఇవ్వాలని అడుగగా. ఈ నేపథ్యంలో డీజిల్ దొంగతనం జరిగిందంటూ క్రషర్ మిల్లు యజమాని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో నాగరాజు తో పాటు మరికొంతమంది టిప్పర్ డ్రైవర్ల పై ఫిర్యాదు చేశాడు. దీంతో నాగరాజును ఎస్ఐ పోలీస్ స్టేషన్ కు పిలిపించి తీవ్రంగా కొట్టాడు. తీవ్ర మనస్థాపానికి గురైన నాగరాజు ఈనెల 4 తేదీన తన సొంత వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఉరితాడు బిగించుకొని సెల్ఫీ వీడియో తీసుకొని తన స్నేహితుడు కి పంపించాడు. సదరు స్నేహితుడు సమీపంలోని రైతుల సహాయంతో నాగరాజు వద్దకు చేరుకొని హుటాహుటినా 108 వాహనంలో అతడిని నకిరేకల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు.మృతునికి భార్య, కూతురు, ఉన్నారు. మృతుని భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నాగరాజు మరణం ఖరీదు 16 లక్షలు

శెనిగ నాగరాజు పరిస్థితి విషమంగా ఉందని తెలుసుకున్న పోలీసులు విషయం తమ పైకి రాకుండా క్రషర్ మిల్లు యజమాని గొలుసుల వెంకన్న మీదికి తరలించే ప్రయత్నంలో భాగంగా మీ ఫిర్యాదు మేరకే ఇదంతా జరిగిందని, అతని ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, నాగరాజు మృతికి ముందే బాధితుల కుటుంబానికి 16 లక్షల రూపాయలు క్రషర్ మిల్లు యజమాని గొలుసుల వెంకన్న ఇచ్చేటట్టుగా బాండ్ రాయించి పోలీసులు అందులో నుండి 5 లక్షల రూపాయలు అడ్వాన్స్ గా ఇప్పించినట్లు తెలుస్తుంది. నాగరాజు మరణించక ముందే ఈ సెటిల్మెంట్ జరిగిందని సమాచారం. పోలీసు అధికారులు ఊహించినట్లే నాగరాజు మృతి చెందడంతో వారంతా ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. నాగరాజు సెల్ఫీ వీడియోనే రేపు కేసులో కీలక సాక్ష్యం అయినట్టయితే స్థానిక ఎస్సై ఈ కేసులో ప్రధాన నిందితుడిగా కోర్టులో నిలబడాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

తిరుమలగిరి ఎస్సై వి సురేష్ వివరణ...

తాను టిప్పర్ డ్రైవర్ శెనిగ నాగరాజును ఏమి కొట్టలేదు.డీజిల్ దొంగతనం చేశారని క్రషర్ మిల్లు యజమాని గొలుసుల వెంకన్న ఫిర్యాదు మేరకు అతని స్టేషన్ తీసుకొచ్చి విచారించడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు తనను పిలిపించారనే మనస్థాపనతో అతను ఈ విధంగా ఆత్మహత్యకు పాల్పడతాడని ఎవరు ఊహించలేదు. ఇందులో నా తప్పు ఏమీ లేదు.

ఇందిరమ్మ కమిటీల ఎంపికలో రాజకీయ జోక్యం వద్దు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఇందిరమ్మ కమిటీల ఎంపికలో రాజకీయ జోక్యం వద్దని సీపీఐ(ఎం)యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు. సోమవారం మండలంలోని చిమిర్యాల గ్రామంలో దౌల జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ 12వ గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ప్రభుత్వ పథకాలను అందజేసే విషయంలో రాజకీయ జోక్యం వల్ల ప్రజలకు దూరమైన విషయం అందరికీ తెలుసన్నారు. అదే తప్పిదాలను కాంగ్రెస్ హయాంలో అనుసరిస్తే ప్రజలకు దూరం కాక తప్పదన్నారు. రాజకీయ జోక్యం లేకుండా గ్రామసభల ద్వారా ఇందిరమ్మ కమిటీలను నియమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలన్నారు. సరిపడ నిధులు మంజూరు చేసి మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు. చిమిర్యాల గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా సుర్వి కిరణ్, మహిళా కార్యదర్శిగా మల్లెపెల్లి లలిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి,సీనియర్ నాయకులు సురకంటి శ్రీనివాస్ రెడ్డి,దొంతగోని పెద్దులు, తుమ్మల నర్సిరెడ్డి,నాయకులు సుర్వి కృష్ణమూర్తి, మల్లేపల లలిత,సురవి కిరణ్, ఆరుట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రస్తుతం సొసైటీలో జరుగుతున్న నేరాలపైన, సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణ అంశంపై సోమవారం మండలంలోని మల్లాపురంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరగడానికి కారణం స్మార్ట్ ఫోన్లతో సోషల్ మీడియాలో కుటుంబానికి సంబంధించిన ఫోటోలు, ఏరియా, మనం మాట్లాడుతున్న స్పీచ్ షేర్ చేయడం ద్వారా నేరగాళ్లకు సులువుగా తెలుస్తుందన్నారు. అలా షేర్ చేయకూడదని తెలిపారు. సోషల్ మీడియాలో బ్రౌజ్ చేస్తున్న సమయంలో మధ్య మధ్యలో అన్వాంటెడ్ లింక్స్ ఓపెన్ చేయడం ద్వారా ఆశ చూపి డబ్బులు చెల్లించమని అడుగుతారని తెలిపారు. అలా మోసపోవద్దని తెలిపారు. తెలియని వ్యక్తులకు డబ్బులు పంపితే వెంటనే 1930కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని తెలిపారు. పిల్లలను రోజు కనిపెట్టుకొని ఉండాలని, ఎవరితో మాట్లాడుతున్నారో రోజు గమనించాలని, వారు చేసే నిత్యకృత్యాలను గమనించాలని అన్నారు. ఏసీపీ రమేష్‌కుమార్ యాదగిరిగుట్ట ఎస్‌హెచ్ఓ ఏం రమేష్, ఉదయ్‌కుమార్, కృష్ణ స్వామిలు మాజీ ఎంపీటీసీ విజయ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. వరిధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో రైతుసంఘం నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలోని రైతాంగం పండించిన వరి ధాన్యం, పత్తి పంటలు చేతికొచ్చాయని, దీంతో వరిధాన్యం, సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మధ్య దళారులు పత్తి క్వింటాల్‌కు రూ.5500 నుండి ఆరువేల రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. వరి ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మడంతో క్వింటాల్‌కు రూ.400 నష్టపోతున్నట్టు తెలిపారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు చీరిక సంజీవరెడ్డి, ఎమ్‌డి.పాషా, చెన్నబోయిన వెంకటేశం, సప్పిడి లక్ష్మారెడ్డి, బోయ యాదయ్య, కొండె శ్రీశైలం, ఆకుల ధర్మయ్య శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరెడ్డి, గోపాల్‌రెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

ధర్నాతో దిగొచ్చిన ఎంఎస్ఎన్ పరిశ్రమ యాజమాన్యం



నవతెలంగాణ-బీబీనగర్

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తోందంటూ పట్టణ ప్రజలు ఎంఎస్ఎన్ ఆర్గానిక్స్ రసాయన పరిశ్రమ ముందు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ధర్నాకు సోమవారం యాజమాన్యం దిగివచ్చింది. ప్రజల డిమాండ్లను అంగీకరిస్తూ రాతపూర్వకంగా రాసి గ్రామపంచాయతీ అధికారి ఎండి. జాకిరుద్దీన్‌కు అందజేశారు. పరిశ్రమ అధినేత జీవన్ రెడ్డి తోపాటు పరిశ్రమ ప్రతినిధులు ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్తులు అఖిలపక్షం నాయకులతో ఉదయం చర్చలు జరిపి ఇకనుంచి పరిశ్రమ నుంచి ఎలాంటి జల, వాయు కాలుష్య కారకమైన ఉత్పత్తులను చేయబోమని దానికి సంబంధించిన పరిశ్రమలో ఉన్న మూడు రియాక్టర్లను వెంటనే తరలిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమ తరలింపు విషయాన్ని మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రసాయన పరిశ్రమలో కు రాష్ట్రంలో ఎక్కడ స్థలాలను కేటాయిస్తే అక్కడకు వెళ్లిపోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. స్థల పరిశీలన జరిగిన వెంటనే పరిశ్రమను తరలిస్తామని అఖిలపక్షం నాయకులకు, గ్రామస్తులకు, యువకులకు, హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు. అంతకుముందు పరిశ్రమ ముందు ధర్నా నిర్వహిస్తున్న ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భువనగిరి రూరల్ సీఐ, బీబీనగర్ ఎస్ ఎచ్ ఓ ప్రభాకర్ రెడ్డి, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో కంపెనీ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోళి పింగళ్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, గోలి నరేందర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, బెండ ప్రవీణ్, పొట్ట నవీన్ కుమార్, పొట్ట వెంకటేష్ పొట్ట నరసింహ, పొట్ట మహేష్, పొట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

కానుగు మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఇంటి పరిసర ప్రాంతాలు, పెరట్లో, వ్యవసాయ క్షేత్రాల వద్ద కానుగు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని, జనని స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్, చైర్మెన్ మైదం భాస్కర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సోమవారం కానుగు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంట్లో పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి వారి పెంపుదల చేపట్టి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. చిన్నపిల్లలకు మన ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కొరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రతి ఒక్కరు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇతర శుభకార్యాలకుకి ఒక మొక్కను గిఫ్టుగా ఇచ్చి అది నాటే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కోఆర్డినేటర్ మైదం భాను, సంస్థ అధ్యక్షుడు పేరపు ఆనంద్ ,జూకంటి సంపత్, పడకండి చంద్రశేఖర్ ,పెంచికల వేదాంశిక, స్వాతి పాల్గొన్నారు.

'ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ పరిధిలోని స్థానిక ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఆర్డీఓ, తహసీల్దార్, సీఐ కార్యాలయలలో సోమవారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నలంద డిగ్రీ, పీజీ కళాశాలల చైర్మెన్ బత్తుల శంకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్‌ను సకాలంలో చెల్లించకపోవడంతో ప్రయివేట్ కళాశాలలో జీతాలు ఇచ్చుకోలేని పరిస్థితిలో దివాలా దిశాయని బత్తుల శంకర్‌గౌడ్ వినతిపత్రంలో కోరారు. శాంతియుత ర్యాలీ నిర్వహించుటకు అనుమతి కొరకు ఆర్డీఓ, తహసీల్దార్, సీఐలకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల ఛైర్మెన్ బత్తుల శంకర్ గౌడ్ గాయత్రి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ బి.సుభాష్ రెడ్డి మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి,రాములు, రాజశేఖర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యాన్ని తమ పొలాల వద్దనే ఆరబెట్టుకొని, తాలు, పెల్లలు లేకుండా చేసుకుని తీసుకురావాలన్నారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సన్న రకం ఏ గ్రేడు ధాన్యానికి క్వింటాకు 2320 రూపాయలు, సాధారణ సన్న రకం ధాన్యానికి క్వింటాకు 2300 చెల్లించడం జరుగుతుందని, అదేవిధంగా క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు గుగులోతూ దేవాసింగ్, మండల వ్యవసాయ అధికారి మల్లేష్, మాల్ మార్కెట్ డైరెక్టర్లు రాగిఫని అంజాచారి, పూల యాదగిరి, ప్యాక్స్ డైరెక్టర్లు బెల్లి సత్తయ్య, అసిస్టెంట్ రిజిస్టర్ శివకుమార్, శరత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పానగంటి వెంకటయ్య, మల్గిరెడ్డి చంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, ఎదుళ్ళ రాములు, ఈద శేఖర్, బిరుదొజు యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని తీగుళ్ళ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులు విద్యను అభ్యసించిన తర్వాత సర్టిఫికెట్స్ కావాలని వెళితే ఫీజు కట్టమని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు ఇబ్బందులు పెడుతున్నాయని చెప్పారు. నేటికీ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ 8,200 కోట్ల స్కాలర్షిప్లను పెండింగ్ మగ్గుతున్నాయని ఆయన అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం చేస్తే విద్యార్థులతో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని తిగుళ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం బ్రిడ్జి పక్కన అనారోగ్యంతో పడి ఉన్న వ్యక్తి సోమవారం ఆస్పత్రిలో పరిస్థితి విషమించి మృతి చెందారు. జాతీయ రహదారి 65 బ్రిడ్జి పక్కన పడి ఉండడంతో చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేసి అనంతరం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. మృతునికి 45-50 సంవత్సరాల వయసు ఉంటుందని, లావుగా ఉండి, చింపిరి జుట్టు, ఎత్తు సుమారు 5.8 అడుగులు, చామఛాయ రంగు కలిగి ఉన్నాడని తెలిపారు. సంబంధీకులు ఎవరైనా గుర్తించినచో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరని టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మన్మధ కుమార్ తెలిపారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

మంగళవారం | అక్టోబర్ 15 , 2024 | www.navatelangana.com

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-వేములపల్లి

ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదురు గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మొలక పట్నం గ్రామంలో ఐద్వా మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న మహిళా భరోసా 2500 రూపాయలు అమలు చేయాలని, బస్సుల సంఖ్య పెంచాలన్నారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో కేరళ తరహాలో 14 రకాల నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా అందివ్వాలి అన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఐద్వా మండల అధ్యక్షరాలుగా పొదిల లక్ష్మమ్మ కార్యదర్శిగా అనిరెడ్డి మాధవి, కమిటీ సభ్యులుగా ఆది ముళ్ళ ఇందిరమ్మ, మేడ ఈరమ్మ, ఏలగబోయిన సరిత, పుట్టల సువర్ణ, మేకల నాగమ్మ, మక్తాల సైదమ్మ, మాణిక్యమ్మ, కలమ్మ, కళావతి, లింగమ్మ, ఐదు గురు కో ఆప్షన్ సభ్యులతో ఎన్నుకోన్నారు.

సాయిబాబ మృతికి సీపీఐ(ఎం) ప్రగాఢ సంతాపం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పౌర హక్కుల ఉద్యమకారుడు , ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మేధావి,సాయిబాబ(56) మరణం హక్కుల ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. పదేళ్ల తప్పుడుఅభియోగాలపై జైల్లో నిర్బంధించిన నిరంకుశ మతోన్మాద బీజేపీ పాలనవల్లే ఆయన అకాల మరణం చెందాడన్నారు. ప్రొఫెసర్ సాయిబాబ మరణం ఆదివాసి,గిరిజన హక్కుల ఉద్యమానికి తీరని లోటని అన్నారు. వికలాంగుడని చూడకుండా సాయిబాబను మతోన్మాదులు పదేళ్ల పాటు నిర్బంధించడం వలన ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించిందని ఆయన చావుకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. ఆయన మృతికి సీపీఐ(ఎం) మండల కమిటీ ప్రగాడ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేస్తున్నట్టు పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జోలికి వస్తే ముఖ్యమంత్రి మార్పు కాయం

- సీఎంకు దళితులపై ప్రేమ ఉంటే రిజర్వేషన్లను పెంచాలి
- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మెన్ జి. చెన్నయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ జోలికి వచ్చి ఎస్సీలను వర్గీకరించాలని చూస్తే రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి. చెన్నయ్య, కో చైర్మెన్‌బాలకిషన్ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పాలసీనా.. లేక రేవంత్ రెడ్డి ఎజెండానా చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్ర సోమవారం నల్ల గొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భ ంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి కార్య క్రమాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని భాస్కర్ టాకీస్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణంలో కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీఎన్జీవోఎస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నయ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళితులపై ప్రేమ ఉంటే 15 శాతం ఉన్న రిజర్వేషన్లను 30 శాతానికి పెంచాలని, 2014 నుండి ఎస్సీ కులగల చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో దేశంలో ఏరాష్ట్రం లో లేనివిదంగా అత్యుత్సాహం చూపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అంశాలను, 2011 జనాభ లెక్కల ఆధారంగా పరిగనిస్తామనడం సరికాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి



9 నెలలు గడుస్తున్నా ఎస్సి డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేకపోయారు? ఎస్సీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. వర్గీకరణ పై ముఖ్యమంత్రి తీసుకుంటున్న చర్యలను బేషరతు గా వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రవి,చెరుకు రాంచందర్, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపాజు రమేష్, మంచాల లింగ స్వామి, జి. శీను, నల్లాల కనకరాజు,కరణం కిషన్, తల్లమాల హస్సేన్, జిల్ల కో కన్వీనర్లు చింతపల్లి బాలకృష్ణ, గోలి సైదులు,అద్దంకి రవి, ఉద్యోగ, మహిళా నాయకులు పాల్గొన్నారు.

17న టార్చ్ ర్యాలీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సీఎం కప్ 2024 పేరుతో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణ కోసం, క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ నెల 17న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ రోడ్డు నుండి గడియారం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి సిహెచ్ విష్ణుమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున క్రీడాకారులు, క్రీడాసంఘాలు, ఒలంపిక్ అసోసియేషన్, వ్యాయామ ఉపాధ్యాయులు, యువతీ యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

కొత్త కోర్సుల సీట్ల భర్తీకి అడ్మిషన్లు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రస్తుత విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఐటిఐ (ఓల్డ్), నల్లగొండ యందు కొత్తగా ప్రారంభింపబడిన అడ్వాన్స్ కోర్సులలోని సీట్ల కోసం వాక్ -ఇన్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రభుత్వ ఐటిఐ (ఓల్డ్) కళాశాల ప్రిన్సిపల్ ఎ.నర్సింహ్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన విద్యార్థులు iti. telangana.gov.in అనే వెబ్‌సైటులో మొబైల్ నెంబర్‌తో రిజిస్టర్ చేసుకొని వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల 20 న హాజరు కావాలని పేర్కొన్నారు.

వెయిట్ లిఫ్ట చాంపియన్ తేజస్వికి కలెక్టర్ ,అదనపు కలెక్టర్ అభినందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



డబ్ల్యూపీసీ(వరల్డు పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నల్లకుంటలో జరిగిన అంతర్‌రాష్ట్ర తెలంగాణ జిల్లాల వెయిట్ లిఫ్టింగ్‌లో మొదటి చాంఫియన్ షిప్‌ను నల్లగొండకు చెందిన కందుల తేజస్వినిగౌడ్‌ను కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీమ్ 3 కేటగిరి అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ 120 కేజీల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి రికార్డు సృష్టించిన తేజస్విని ఇంకా జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మోతిలాల్, కోచ్ రఘు, వెంకటరమణా గౌడ్, అభి, అరుణ్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కోదాడ నందు
O.S.No. 246/2024

Between:
వాంకుడోతు ద్వాలి మరియు ఇతరులు
...వాదులు

మరియు

1) బానోతు రంగమ్మ
2) ఎవరికి సంబంధించితే వారికి
....ప్రతివాదులు

నోటీసు

పైన తెల్పిన వాదులు కీ.శే. బానోతు గోబ్రియా గారికి కూతురు మరియు కుమారుడు లేటు భిక్షం గారి కూతుళ్ల మరియు కుమారుడు అయిఉన్నారు. ప్రతివాది బానోతు రంగమ్మ లేటు భిక్షంగారి కూతురు మరియు లేటు గోబ్రియా గారికి మనుమరాలు అయి వున్నది. కీ.శే. బానోతు గోబ్రియా గారు మరణించినారు. వారికి ఈ వాదులు, ప్రతివాదులు తప్ప ఇతర రక్త సంబంధీకులు ఎవరూ లేరు. కావున వాదులను మరియు ప్రతివాదిని కీ.శే. బాణోతు గోబ్రియా గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన పేర్కొన్న కోర్టు వారి ఎదుట దావా వేసియున్నారు. ఇట్టి దావా తేది: 12-11-2024 న వాయిదా ఉన్నది. ఇట్టి దావాపై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ది. 12-11-2024న ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా కాని మీ తరఫు న్యాయవాది ద్వారా గాని పైన పేర్కొన్న కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

Sd/-
బెల్లంకొండ గోవర్ధన్
బెల్లంకొండ అవినాష్
న్యాయవాదులు,కోదాడ.
సెల్: 9949808116.

తేది:15.10.2024,
స్థలం: కోదాడ.

లిక్కర్ కార్డు పోయినది

అక్టోబర్ 11న నకిరేకల్ పట్టణంలో షాపింగ్ చేస్తుండగా నా యొక్క లిక్కర్ కార్డు పోయినది. కార్డు నెం.**LA 0501199989 7200X001.** ఈ కార్డును నాకు **IHQ OF MOD(ARMY)** నుండి జారీ చేయబడింది. దొరికిన వారు శివరాత్రి సునీల్ తండ్రి: వెంకటేశ్వర్లు, వృత్తి: ఇండియన్ నేవీ సైలర్, గ్రామం: బాలెంల, మండలం: జిల్లా: సూర్యాపేట, సెల్ నెంబర్. 84980 80502 కు అందజేయగలరు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: DEVARAKONDA
O.S.No.161/2021

BETWEEN:
Prerana Kakulavaram and another
...PLAINTIFFS
AND
Kakulavaram Venugopal Reddy
.... DEFENDANT

To
Sri Kakulavaram Venugopal Reddy, S/o. Krishna Reddy, Age: 54 years Occupation: Agriculture, R/o. Marriguda village and mandal, Nalgonda district.
....DEFENDANT

Please take notice that the above named plaintiffs have filed suit for partition against you before the above said Hon'ble Court and said suit is coming for your appearance since long. Further, please take notice that the above suit is posted to dated: 23-10-2024 at 10-30 A.M. for your appearance. Therefore, you are hereby informed to appear on the said day before the said Hon'ble Court without fail. If you fail to appear before the Hon'ble Court on the said date either in person or through duly instructed Advocate, be it noted, that the matter will be heard in your absence.

(By order of the Hon'ble Court)
GAJULA ANJANEYULU
B. Com., LL.B.,
K.S.Venkatramana
ADVOCATES
DEVERAKONDA - 508 248
Dist. Nalgonda (T.S)
Cell No: 98484 31922
Counsel for the plaintiffs

Place: Deverakonda
Dated: 13-10-2024

బహిరంగ ప్రకటన
శ్రీయుత గౌరవ అదనపు జిల్లా న్యాయమూర్తి గారి కోర్టు మిర్యాలగూడ
I.A.No.144/2023
IN
U/R AS. 2023

Between:
కందుల పున్నయ్య మరియు ఇతరులు
....పిటిషనర్స్/అప్పిలెంట్స్

మరియు

1. మైలవిత్తుల వెంకటేశం తండ్రి: గోవిందు, వయస్సు:62 సం॥లు, వృత్తి: వ్యాపారం, R/o.హాలియా, అనుముల మం॥, నల్లగొండ జిల్లా.
2. మహ్మద్ మౌలానా తండ్రి:సిల్మాన్, వయస్సు:62 సం॥లు, వృత్తి: వ్యవసాయం, R/o.ఆలీనగర్, అనుముల మం॥, నల్లగొండ జిల్లా.

....రెస్పాండెంట్స్/రిస్పాండెంట్స్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన పేర్కొనబడిన పిటిషనర్స్, రెస్పాండెంట్స్ పై అప్పీలు దాఖలు చేసినారు. అట్టి DELAY PETITION అప్పీలు ద్వారా దాఖలు అట్టి దరఖాస్తు మీకు పలుమార్లు నోటీసులు పంపిన తామీలు కాలేదు. మీ హాజరు నిమిత్తము ది.22.10.2024 పై కోర్టువారి ఎదుట వాయిదా కలదు. ఆ తేది నాడు మీరు స్వయంగా కాని, వకీలు ద్వారా కానీ హాజరుకాగలరు. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)
సి. హెచ్.రఘురామారావు
అడ్వకేట్,విద్యానగర్, మిర్యాలగూడ,
నల్లగొండ జిల్లా.
సెల్: 9440480362.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Siddi Veera Chary, S/o. Sathaiah, R/o. Thalla singaram Village of Nuthankal Mandal** proposing to mortgage his / her owned schedule property in faovur of **Shriram Finance Ltd., Suryapet Branch** towards collate ral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Plot No. 2 (West Part) to an extent of 103 Sq. Yards equivalent to 86.12 Sq.Meters in Sy.No. 768 of Suryapet Revenue Village situated at Ward No.2, Block No.1, within the limits of Suryapet Municipality, Suryapet District and bounded by:
North: House of Jhansi
South: 30 Feet Road
East: Plot No.2 (Part) of Dharavath Saroja
West: Plot No.3

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Danaboina Gouthami, W/o. Saidulu, R/o. Nuthankal Village and Mandal** proposing to mortgage his / her owned schedule property in faovur of **Shriram Finance Ltd., Suryapet Branch** towards collateral security for obtaining loan. If any body has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

